తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

శనివారం
11 అక్టోబర్ 2025

పేజీలు : 08







# స.హ చట్టం కింద సమాచారం తప్పనిసరిగా అందించాలి

**భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరిన సమాచారాన్ని నిర్దేశిత వ్యవధిలోగా అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చెప్పారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమాచార హక్కు చట్టం 2005 వారోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించడం ప్రతి అధికారి బాధ్యతగా భావించాలని సూచించారు. అలాగే స్వచ్ఛందంగా ఇవ్వాల్సిన సమాచారాన్ని పౌరులకు సులభంగా అందుబాటులో ఉంచే విధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. అంతకు ముందు ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బందితో సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందిస్తానని, స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని పౌరులకు అందుబాటులో ఉండేలా వ్యవహరిస్తారని, పనితీరులో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పాటిస్తూ పని చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఎస్డిసి రమేష్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో ఇబ్బందులు రావొద్దు

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టర్లతో సమీక్ష...



**వరంగల్ ప్రతినిధి,అక్టోబర్ 10 ( జనంసాక్షి):** ధాన్యం సేకరణలో ఇబ్బందులు రావొద్దని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. రానున్న ఖరీఫ్ 2025-26 సీజన్లో ధాన్యం సేకరణ పై మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టర్లతో శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జడ్పీ సీఈఓ ఇంచార్జ్ డీఆర్‌డీఓ రాంరెడ్డి, డి ఏ ఓ అనురాధ డీసీఓ నీరజా, డీసీఎస్ఓ కిష్టయ్య డి యం సంధ్యారాణి, తహసిల్దార్ సురేఖ, రవాణా శాఖ అధికారి శోభన్, లీగల్ మెట్రోలజీ మనోహర్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల నుండి ధాన్యం సేకరణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని, కొనుగోలు కేంద్రాల్లో సరియైన తూకం, తేమ శాతం, రవాణా, నిల్వ వంటి అంశాలలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిల్లర్లు ధాన్యాన్ని సమయానికి దిగుమతి చేసుకోవలనని సూచించారు, లారీ ట్రాన్స్‌పోర్టర్లు సకాలంలో రవాణా ఏర్పాట్లు చేసి, రైతుల ధాన్యం ఎక్కడా ఆగకుండా చూడాలని సూచించారు. ఈ ఖరీఫ్ సీజన్లో దాదాపు వరి ధాన్యం రెండు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా వేయగా అందుకు గాను 266 ధాన్యం కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయడమైనది ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సంబధిత అధికారులను ఆదేశించారు. రైతులకు వరి ధాన్యం తేమ శాతం పై అవగాహన కల్పించేందుకు గ్రామపంచాయతీ లలో రికార్డింగ్లు వేయించినట్లయితే కొంతవరకు రైతులకు మిగతా 8లో..

# సమాచార హక్కు చట్టం అమలు ప్రతి ఒక్కరి బాధ్యత

- అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్




**మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 10 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దీపావళి పండుగ, సమాచార హక్కు చట్టం అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, డిఎస్పి తిరుపతిరావు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా టపాసుల దుకాణాలను ఏర్పాటు చేయాలని సూచించారు. టపాసుల విక్రయ కేంద్రాల్లో ఫైర్ సేఫ్టీ, విద్యుత్ భద్రత వంటి అన్ని రక్షణ చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. అమ్మకాల ప్రదేశాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. దీపావళి సందర్భంగా ప్రజలు టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలనీ, సంబంధిత విభాగాలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదనంగా, సమాచార హక్కు చట్టం 2005 అమలు వారోత్సవాల సందర్భంగా ప్రతి శాఖాధికారులు దరఖాస్తుదారులకు సమయానుకూలంగా, పారదర్శకంగా సమాచారం అందించాలన్నారు. ఇది ప్రతి ప్రభుత్వ అధికారికి ఉన్న బాధ్యత అని వారు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమాచార హక్కు వారోత్సవాలలో భాగంగా జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించి, అధికారులు సమాచార హక్కు చట్టంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిఎస్పి తిరుపతిరావు, డిపిఓ హరిప్రసాద్, జిల్లా వైద్యాధికారి డా. రవి రాథోడ్, మరిపెడ, తొర్రూరు, మహబూబాబాద్, కేసముద్రం, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాఘవరెడ్డి, ఫైర్ ఇన్స్పెక్టర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.




# సామాజిక ఆరోగ్య కేంద్రంలో పని ఫుల్,జీతాలు నిల్

- ప్ల కార్డులతో రెగ్యులర్ ఉద్యోగుల మౌన ప్రదర్శన

**గూడూరు,అక్టోబర్10(జనంసాక్షి):** సామాజిక ఆరోగ్య కేంద్రంలో 24గంటలు ఫుల్ గా పని చేస్తున్న సమయానికి జీతాలు మాత్రం రావడం లేదని వైద్య సిబ్బంది అన్నారు.శుక్రవారం గూడూరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ వైద్య సిబ్బంది మౌన ప్రదర్శన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల సమయానికి జీతాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని,ప్రతి నెల ట్రెజరర్ ద్వారా జీతాలు ఇవ్వాలని, రెగ్యులర్ వైద్యులకు,సిబ్బందికి సకాలంలో జీతాలు వేతనాలు చెల్లించాలని,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ప్ల కార్డులు చెత పట్టుకొని మౌన ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్,ఇంద్ర, మంజుల,స్టాఫ్ నర్సులు అరుణ్, వనిత,పార్మర్ సిస్టర్ శ్రీనివాస్,జూనియర్ అసిస్టెంట్ సయ్యద్, సలీమ్,తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలి




**నస్పూర్ (జనంసాక్షి):** నస్పూర్ పట్టణం లోని విలువైన ప్రభుత్వ భూములను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కబ్జాలకు పాల్పడుతున్నారని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు శుక్రవారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబిఆర్ఎస్ హయాంలో నస్పూర్ పట్టణం ఎంతగానో అభివృద్ధి జరిగిందని,ప్రభుత్వ భూములను ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించడం జరిగిందని అలాంటి ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా అధికారులు స్పందించి కాపాడాలని డిమాండ్ చేశారు.అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్ల కోసం వచ్చినప్పుడు బాకీ కార్డులను వాళ్లకు చూపించి రావలసిన హామీని ఇవ్వాలని డిమాండ్ చేయాలని పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను మోసం చేసినందుకు కాంగ్రెస్ పార్టీని ఓటు రూపంతో శిక్షించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నడిపెల్లి విజిత్ రావు,అక్కూరి సుబ్బయ్య,టిబిజికెఎస్ ప్రధానకార్యదర్శి కే.సురేందర్ రెడ్డి నాయకులు మేరుగు పవన్ కుమార్,వంగ తిరుపతి,బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు అన్యాయం చేస్తే సహించం



**బెల్లంపల్లి, అక్టోబర్ 10, (జనంసాక్షి)**బీసీలకు అన్యాయం చేస్తే సహించం అని బీసీ నాయకులు అన్నారు. బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల విషయంలో స్టే విధించడం దారుణం అన్నారు. బీసీలకు జరిగిన అన్యాయంపై అన్ని రాజకీయ పక్షాలు కలిసి రావాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల విషయంలో ప్రతి రాజకీయ పార్టీ సహకరించాలని తీర్మానించారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయురాలు ఎర్ర సువర్ణ మాట్లాడుతూ బీసీల న్యాయ పరమైన డిమాండ్ 42% రిజర్వేషన్లను ప్రతి రాజకీయ పార్టీ సహకరించాలని కోరారు. మేమెంతో మాకంత అనే నినాదంతో బీసీలంతాఏకం కావాలన్నారు. బీసీల హక్కుల పరిరక్షణే మన ధ్యేయంగా బీసీలంతా కలిసి రావాలన్నారు. మేము ఏ రాజకీయ పార్టీక గాని, ఏ వర్గానికి గాని, ఏ కులానికి గాని వ్యతిరేకం కాదు. మా హక్కుల కోసం పోరాటం చేస్తూనే ఉంటాం అన్నారు. అనంతరం మద్దెర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 42% రిజర్వేషన్ల విషయంలో ప్రతి రాజకీయ పార్టీ సహక రించాలని, రాబోయే ఎన్నికల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలకు రిజర్వేషన్లు కల్పించాన్నారు. ఈ సమావేశంలో వేల్పుల రాజేందర్, గైని శంకర్, తొంగల శ్రీనివాస్, ఆంగల రాజేశం, పి నర్సింహులు, ఎ శివకుమార్ పాల్గొన్నారు.

## ఏరియా ఆస్పత్రిలో సౌకర్యాలు కల్పించాలి

### హెచ్ఎంఎస్ డిమాండ్




**బెల్లంపల్లి, అక్టోబర్ 10, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం హెచ్ఎంఎస్ నాయకులు వైద్య అధికారి పాండురంగాచారికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రసిడెంట్ పతెం రాజబాబు మాట్లాడుతూ బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలో సరిపడా వైద్యులు, స్టాప్ నర్సులను, వార్డు బాయ్స్, ల్యాబ్ టెక్నిషన్స్ నియమించాలన్నారు. మేల్, ఫీమేల్ వార్డుల ను పునప్రారంబించాలన్నారు. ఫార్మా మెడికల్ స్టోర్స్ లో సరిపడా మ్యాన్ పవర్ నియమించాలన్నారు. గోలేటి డిస్పెన్సరీలో పనిచేస్తున్న నర్సులను అక్కడే విధులు నిర్వహిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సింగరేణిలో గుర్తింపు ఎన్నికల్లో గెలిచినా ఏఐటీయూసీ హాస్పిటల్స్ ను కార్పొరేట్ హాస్పిటల్స్ గా మారుస్తాం అని హామీ ఇచ్చి విస్మరించారని అన్నారు. కార్మికులకు మెడికల్ బోర్డు బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్లలో పెట్టి మెడికల్ ఆన్ ఫిట్ కు పెట్టుకున్న వారందరినీ ఆన్ఫిట్ చేసి వారసులకు డిపెండెంట్ ఉద్యోగలు ఇపిస్తాం అని చెప్పి గెలిచి రెండు సంవత్సరాలు గడుస్తున్న సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ ఎండీ ఓజియర్, బ్రాంచ్ సెక్రెటరీ నవీన్, ఏరియా ఆర్గనేజర్ ఎస్కె ఇనూస్, ఎస్%&%పీసీ అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ కిష్టస్వామి, ఆర్గనేజర్స్ మహేష్, వేణు, రాజశేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహన దారులు కుటుంబ శ్రేయస్సు కోసమైన హెల్మెట్ ధరించాలి

### జినోమ్ వ్యాలీ ఇన్స్పెక్టర్ గురువయ్య



**శామీర్ పేట్ ( జనంసాక్షి)**ప్రతి ఒక్కరూ వాహనదారులు వాహనం నడిపే టప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఉండి ప్రాణ హాని జరుగకుండా జాగ్రత్తలు పాటించాలని తుర్కపల్లి జినోమ్ వ్యాలీ ఇన్స్పెక్టర్ సి హెచ్. గురువయ్య అన్నారు. శుక్రవారంరోజు ఉమ్మడి శామీర్ పేట మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు క్యాతం రవి ఆధ్వర్యంలో దాత రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ముజీబుద్దీన్ సహకారంతో విలేకరులకు హెల్మెట్ల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధులుగా జినోమ్ వ్యాలీ ఎస్ హెచ్ ఓ గురువయ్య, శామీర్ పేట డి ఐ రాజు, సబ్ ఇన్స్పెక్టర్ శశివర్ధన్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ ఐ నవీన్ రెడ్డి,రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ముజీబుద్దీన్ లు హాజరయ్యారు.అతిధులను శాలువాలతో సత్క రించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల్లో అత్యధికంగా చనిపోయిన వాళ్లు ద్విచక్ర వాహనదారులేనని అందులో 85శాతం హెల్మెట్ ధరించని వాళ్ళు ఉన్నారని అన్నారు. ద్వి చక్ర వాహనం నడిపే వాళ్ళు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకున్నాక క్లిప్ కూడా పెట్టుకోవాలన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి. సైబర్ క్రైమ్ మీదకుడా అవగాహనా కలిగి ఉండాలి అని జినోమ్ వ్యాలీ ఎస్ హెచ్ ఓ గురువయ్య అన్నారు. ప్రాణాలు పోతే తిరిగి రావు కాబట్టి హెల్మెట్ ధరించండి. రోడ్డు ప్రమాదల్లో 85శాతం హెల్మెట్ ధరించని వారే మృతి చెందుతున్నారని జీనోమ్ వ్యాలీ సి ఐ తెలిపారు.ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు రక్షణ హెల్మెట్ మాత్రమే. సెల్ ఫోన్ మాట్లాడుకుంటూ వాహనం నడుపొద్దని ఎస్ హెచ్ ఓ గురువయ్య అన్నారు. కొద్ది దూరమని హెల్మెట్ పెట్టుకోరు ఆది కూడా ప్రమాదమే కొద్దీ దూరమైనా చాలా దూరమైనా హెల్మెట్ ధరించాలి. ప్రాణాలు చాలా విలువైనవి పోతే తిరిగి రావు కాబట్టి తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి. ట్రాఫిక్ రూల్స్ పై చాలా వీడియోలు చేసిన మీరు చూడండి లింక్ పంపుతా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి. రాంగ్ రూట్లో ప్రయాణం చేయొద్దు. సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్ పై ప్రతిఒక్కరు అవగాహనా కలిగి ఉండాలి లోన్లు ఆన్లైన్లో తీసుకోవద్దు ఏ పి కే అప్స్ ఓపెన్ చేయొద్దని తెలిపారు. విలేకరులకు హెల్మెట్లు బహుకరించే అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు అని ముజిబ్ అన్నారు.చౌరస్తాల వద్ద సిగ్నెల్స్ ఏర్పాటు చేయ్యాలని కాంగ్రెస్ పార్టీ తరపున నివేదికలు గతంలో పంపాము. సమాజ శ్రేయస్సు కోసం నా తరపున ఎలాంటి సహకారం కావాలన్నా నేను చేస్తానని అన్నారు. విలేకరులకు గ్రూపు ఇన్సూ రెన్స్ చేయిస్తానని హామీ ఇచ్చారు.ఎస్ ఐ శశివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...హైవే లో 100 మీటర్ల స్పీడ్ మైంటైన్ చేస్తారు. పెద్దమ్మ కాలనీ చౌరస్తా లో అత్యధికముగా ఆక్సిడెంట్ లు అవుతున్నాయి. గ్రామీణ వాతావరణం ఉంటది ఇక్కడ అందరూ ద్విచక్ర వాహనం మీద బయటకు వెళితే హల్మెట్ ధరించాలి. సైబర్ క్రైమ్, రోడ్డు ఆక్సిడెంట్ అయితే 1930,1945 నెంబర్లకు డయాల్ చేయ్యండని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఉపాధ్యక్షులు పవన్, శేఖర్, కృష్ణ, వెంకట్ రెడ్డి,భూపాల్, కమిటీసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల ఆశాజ్యోతి ముత్తినేని వీరన్న



### అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల మల్లేశం

**మోమిన్ పేట అక్టోబర్ 10 (జనం సాక్షి)**వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరన్న రాష్ట్ర వికలాంగులకు ఆశాజ్యోతి అని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, జాతీయ వికలాంగుల హక్కుల వేదిక వికారాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మురహరి అన్నారు. ముత్తినేని వీరన్న పుట్టినరోజును పురస్కరించుకొని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో మోమిన్ పెట్ మండలం, ఎన్కతల గ్రామంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ వికలాంగులకు అనేక సంవత్సరాలుగా అపరిష్కృత సమస్యలు అనేకం ఉన్నాయన్నారు. వాటన్నింటినీ ఇప్పటికే ముత్తినేని వీరన్న దృష్టికి తీసుకెళ్లామని, పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందించారని అన్నారు. సమస్యలను సావధానంగా వినడమే కాకుండా, పరిష్కారం కోసం కృషి చేస్తున్న వీరన్న భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. వికలాంగులు ఐక్యమత్యంతో ఎప్పటికప్పుడు సమస్యలపై పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వికలాంగులకు అన్ని రంగాలలో ప్రాధాన్యతనిస్తూ సముచిత స్థానం కల్పించడంతోపాటు వారి సంక్షేమం కోసం సమగ్రమైన విధివిధానాలు రూపకల్పన చేసి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్కతల గ్రామ కార్యదర్శి పోతురాజు బిచ్చయ్య, కార్యనిర్వాక కార్యదర్శి కోళ్ళ రంగారెడ్డి, నాయకులు బోయ వెంకటయ్య, చిన్న జగన్, ప్యాట కిష్టయ్య, మన్నె శ్రీనివాస్, బోయిని నర్సింలు, బోయ లక్ష్మయ్య, మంగలి అనంతమ్మ, ఎర్ర అంజయ్య, మునగాల సంగయ్య, బొడ్డు పాపమ్మ, మోకిల స్వరూప, బొడ్డు ఈశ్వరమ్మ, చెర్ల అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యదర్శి పై తప్పుడు ఆరోపణలు సరికాదు




**దోమ అక్టోబర్ 10 జనం సాక్షి..**దోమ మండల పరిధిలోని రాకొండా గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రవికుమార్ పైన రెండు రోజుల క్రితం ఎంపీడీవో కు ఫిర్యాదు చేసిన ఆరోపణలపై అధికార పార్టీకి మద్దతు చేస్తున్నాడని చేసిన ఆరోపణలు తప్పుడుగా చేశారని శుక్రవారం ఎంపీడీవోకు రాకొండ మాజీ సర్పంచ్ చాపల వెంకటయ్య గ్రామ ప్రజలు కలిసి ఎంపీడివోకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. గ్రామపంచాయతీ నిధుల నుంచి డబ్బును డ్రా చేసి ఇవ్వనందున కార్యదర్శి పైన తప్పుడు నింద వేశారు అని అన్నారు. గతంలో గ్రామపంచాయతీకి ప్రభుత్వం నుంచి ఎంత నిధులు వచ్చాయి నిధులను ఏ పనికి వాడుకున్నారు ఏ పనికి ఎంత వాడుకున్నారు ఒక ఎంబి ఒక పనికి మాత్రమే వర్తిస్తుంది. కానీ కార్యదర్శి పైన తప్పుడు నింద వేసి డబ్బు ఇవ్వనందుకు కార్యదర్శిని బెదిరింపులకు గురి చేయడం జరిగింది అని అన్నారు. గ్రామపంచాయతీ నిధులను దుర్వినియోగం కాకుండా ఎంపీడీవోకు ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు ఎంపీడీవోకు మెమోరడం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాపల వెంకటయ్య, చాపల లక్ష్మయ్య, మాజీ ఉప కొత్త జంగయ్య,చాపల శ్రీనివాస్ కొత్త చంద్రయ్య,బండి వెంకటయ్య, కొత్త గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు....

# బీసీ ల ఓట్లు అడిగే హక్కు బిఆర్ఎస్,బీజేపీ పార్టీలకు లేదు



**గూడూరు,అక్టోబర్10(జనంసాక్షి):**బిఆర్ఎస్,బీజేపీ పార్టీలు బీసీ ల ఓట్లను అడిగే హక్కు లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి,మాజీ ఎంపీపీ నునావత్ రమేష్ నాయక్ అన్నారు.శుక్రవారం గూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టిఆర్ఎస్, బిజెపి పార్టీలు బీసీలను ఓటు అడిగే హక్కు అధికారం లేదని, బీసీల పట్ల కపట ప్రేమ చూపిస్తు,42శాతం రిజర్వేషన్ అమలు కాకుండా ఈ రెండు పార్టీలు అడ్డుపడుతున్నాయని వారు ధ్వజమెత్తారు. టిఆర్ఎస్,బిజెపి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో తీర్మానానికి మద్దతు పలికారో,గ్రామాల్లో కూడా బీసీల పక్షాన నిలబడి కొట్లాడి బీసీలకు న్యాయం జరిగే విధంగా చూడాలని, వారికి అన్యాయం జరిగే విధంగా చూస్తే మాత్రం, కాంగ్రెస్ పార్టీ పక్షాన ఊరుకునేది లేదని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో రాహుల్ గాంధీ జూడో యాత్రలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే నిబద్ధతతో ఎన్ని ఆటంకాలు ఎదురైనా దృఢ సంకల్పంతో తీసుకువచ్చిన జిఓ 9ని సవాల్ చేస్తూ,రెడ్డి జాగృతి బట్టం మాధవరెడ్డి పేరిట దొంగచాటుగా బి ఆర్ ఎస్ పార్టీ హైకోర్ట్ లో పిటిషన్ దాఖాలు చేసి,కుళ్ళు కుతంత్రాలతో రిజర్వేషన్లు బీసీలకు ఇచ్చిన జాగ్రత్త కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని,ఆలా జరిగితే తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీకి పుట్టగతులండవని భావించి హైకోర్టులో స్టే వచ్చేలా అడ్డుకున్నారని వారు అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం,రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంఎల్ఏ లు, ఎంపీ లు ప్రధాన మంత్రితో మాట్లాడి రాష్ట్రపతి ఆమోదం తెలిపి,9వ,షెడ్యూల్ లో చేర్పించాల్సింది పోయి దొంగ నాటకాలు ఆడుతూ బీసీ లకు తీవ్ర అన్యాయం చేయడంలో భాగస్వాములయ్యారని, బీసీ లు ఆందోళనకు గురి కావొద్దని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా బీసీ లకు 42శాతం రిజర్వేషన్ తోని స్థానిక ఎన్నికలకు వస్తామని అన్నారు. మండలంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రూపులుగా విడిపోకుండా కలసికట్టుగా పని చేసి అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కంకటి ఉప్పలయ్య,రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి ఎండీ యాకుబ్ పాషా,మాధవపెద్ది అమరేందర్ రెడ్డి,తండా యాకంభ్రం,కోరే కుమారస్వామి,కన్నెబోయిన వెంకన్న,మాజీ సర్పంచ్ లు కట్ల భవాని విష్ణు,ఆవుల అశోక్,ధర్మసోత్ బాలు నాయక్,గోపగాని యాదగిరి గౌడ్,మండల మల్లేష్,మూడు మహేష్,దారవత్ రమేష్, దోమ సతీష్,గౌడుగు మహేష్, బానోత్ హరి,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో



**గూడూరు,అక్టోబర్10(జనంసాక్షి):**42శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ శుక్రవారం గూడూరు మండల కేంద్రంలో జాతీయ రహదారిపై బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.అనంతరం గంట పాటు హైవే రోడ్డుపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి.ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ సమాజంలో 56శాతం ఉన్న బీసీలను అన్ని రంగాల్లో అణచివేతకు గురి చేస్తూ,విద్యా,వైద్య,ఉద్యోగం, ఉపాధి,రంగాలతో పాటు రాజకీయ రంగంలో జనాభా నిష్పత్తి ప్రకారం వనరులు రాకుండా రాజకీయ అధికారం లేకుండా అగ్రవర్ణాలు కుట్రలు చేస్తున్నారని,దీని ఫలితంగానే నిన్న హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై స్టే విధించడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇది బహుజన సమాజం యొక్క ఆత్మగౌరవంపై సాగుతున్న దాడని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో న్యాయం జరుగుతుందని ఆదిశగా జీవో 9ని,తీసుకురావడం జరిగిందని, రాజకీయంగా బీసీలు ముందు భాగంలో ఉంటారని ప్రగల్భాలు పలుకుతూనే కాలయాపన చేస్తూ హైకోర్టులో స్టే రావడానికి కారణభూతం అయ్యారని ఆరోపించారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర,ప్రభుత్వాలు రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చితేనే రక్షణగా ఉంటుందని పాలకులు గమనించి,బీసీలకు దమాషా ప్రకారం అన్ని రంగాలలో అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.గతంలో ఈ డబ్ల్యూఎస్ జీవో మరియు రాష్ట్ర ప్రభుత్వం 69 జీవో తీసుకురావడం వలన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వ నియామకాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బీసీల విద్యార్థులకు వచ్చిన మార్కుల కంటే తక్కువగా వచ్చిన ఓసి విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు రావడం వలన చాలామంది బిసి నిరుద్యోగులు నష్టపోయారని, కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తు వాడుకుంటున్నారని ఇప్పటికైనా బీసీ సమాజం మేల్కొని తమ హక్కులను కాపాడుకోవాలని అన్నారు. విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు,బిఆర్ ఎస్ నాయకులు మేరెడ్డి సురేందర్,కాయితోజు దేవేంద్ర చారి,నూకల ఉపేందర్,నామాని సదానందం,ముదురు బిక్షపతి,పోతారాజు రాజు,వల్లెపు నాగరాజు,తండా శ్రీహరి, ఎదునూరి వెంకన్న, ఎలామందల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సహ చట్టం పై అవగాహన కలిగి ఉండాలి



**చెన్నారావుపేట, అక్టోబర్ 10 (జనం సాక్షి):** ప్రతి ఒక్కరు సహ చట్టం పై అవగాహన కలిగి ఉండాలని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెపు ప్రణీత్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సహ చట్టం వార్షికోత్సవంలో భాగంగా సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.సమాచార హక్కు చట్టం 12 అక్టోబర్ నాటికి 20 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వార్షికోత్సవాలను ఈ నెల 5 నుంచి 12 వరకు నిర్వహించాలని నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో సహ చట్టం సొసైటీ ఆధ్వర్యంలో పాఠశాలలో 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సహ చట్టం పై అవగాహన కార్యక్రమంను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజలకు వజ్రాయుధమని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం-2005లోని అంశాలు, ఆర్టీఐ దరఖాస్తు విధానం, దరఖాస్తుల స్వీకరణ, దరఖాస్తు ఫీజు, ఇవ్వాల్సిన సమాచారం, పీఐవో, ఏపీఐవోల బాధ్యతలు, తదితర అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత , శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, కె.మాధవి, బి.రమాదేవి, హంస రామకృష్ణ జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, విద్యార్థులు పాల్గొన్నారు.

# జస్టిస్ గవాయిపై దాడిని ఖండిస్తున్నాం ఎంఆర్ పిఎస్



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్ 10,(జనంసాక్షి)** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి పై దాడి అంటే రాజ్యాంగం మీద దాడి చేసినట్టేనని ఎమ్మార్పీఎస్ నిర్మల్ జిల్లా ఇన్చార్జ్ గందమల్ల నాగభూషణ్ అన్నారు. శుక్రవారం నిర్మల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజే మీద జరిగిన దాడి వెనుక ఉన్న ఎంతటి శక్తులనైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని మండిపడ్డారు.సీజే పై దాడిని ఖండిస్తూ.. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈనెల 13న జిల్లా కలెక్టరేట్ వద్ద ,17న అన్ని మండల కేంద్రాల్లో నిరసన చేపడతామన్నారు. 22న హైదరాబాద్ లో పెద్ద ఎత్తున భారీ నిరసన ర్యాలీ, ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున కదిలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఎస్పి జాతీయ నాయకులు నందకుమార్, ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి మురళీకృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బొబ్బలి శ్రీనివాస్, నాయకులు శనిగారపు రవి , రాజు, శంకర్, లక్ష్మణ్ ,అరుణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్,బిజెపిలు బీసీలకు అన్యాయం చేస్తున్నాయి

## అప్ పార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్10,(జనంసాక్షి)** కాంగ్రెస్,బిజెపి పార్టీలు రాజకీయ నాటకాలతో.. బీసీల రిజర్వేషన్లకు అన్యాయం చేస్తున్నాయని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి అసెంబ్లీలో చట్టాన్ని ఆమోదించకుండా, కేవలం జీవో-9 ద్వారా ఎన్నికలు నిర్వహించడానికి ప్రయత్నం చేయడం బిసి వర్గాలను మోసం చేయడమే అని మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోని బిజెపి పార్టీ ఇద్దరు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఆడిన నాటకాల పరిమళమే నేడు బీసీలకు జరిగిన అన్యాయమని ధ్వజమెత్తారు. ఈ అప్రజాస్వామిక చట్ట విరుద్ధమైన చర్యలపై హైకోర్టు స్టే ఇవ్వడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అంశంపై పూర్తి చట్టబద్ధత కల్పించి పారదర్శక ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందులో నాయకులు శ్రీనివాస్, వినోద్ కుమార్, అబ్దుల్ సాదిక్, తదితరులు ఉన్నారు.

# రామప్ప లో మూడోవరోజు వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2025 క్యాంపు

ములుగు/వెంకటాపూర్,అక్టోబర్10(జనం సాక్షి):వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2025 క్యాంపులో శుక్రవారం రోజున ఉదయం యోగ క్లాసెస్ న్విహించడం జరిగింది. తర్వాత ప్రొఫెసర్ పాండురంగారావు కాకతీయుల మీద ప్రజెంటేషన్ ఇచ్చారు.ఆ తర్వాత ప్రొఫెసర్ కె.విజయబాబు కాకతీయ టెంపుల్స్ మీద వాటి విశిష్టత గురించి వివరించారు.ఆ తర్వాత వేద కుమార్ చైర్మన్ డెక్కన్ హెరిటేజ్ అకాడమీ హెరిటేజి నిర్వహణ కాపాడుట వాటి గురించి తెలంగాణలోని చరిత్రను ఏ విధంగా వెలికి తీయాలే వాటిని ఏ విధంగా మనం కాపాడుకొని భావితరాలకు అందించాల్సి ఉంటుంది అనే అంశం మీద ప్రసంగించారు. ఆ తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కెపి రావు ఆర్కియాలజికల్ వేషం పురావస్తు తవ్వకాలు ఏ విధంగా చేస్తారు.ఎక్కడెక్కడ త్రవ్వకాలు జరిపిన ఏ విధంగా మన టెంపుల్స్ ని మన చరిత్రను ఎప్పుడు ఎన్ని వేల సంవత్సరాల క్రితం ఉన్నదని ఏ విధంగా కనుక్కోవచ్చు అనే అంశం మీద క్లియర్ గా ఉపన్యాసించారు.మరియు 40 మంది శిక్షణ తీసుకుంటున్న వాలంటీర్స్ రామప్ప టెంపుల్ మీద చిన్న ప్రాజెక్టు ప్రజెంటేషన్ ని ప్రొఫెసర్ పాండురంగారావు డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కి సమర్పించారు.



## స్కూల్ పిల్లలపై తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపించాలి



**భూపాలపల్లి, అక్టోబర్ 10 (జనం సాక్షి):**భూపాలపల్లి ఏరియా సింగరేణి హై స్కూల్‌లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ సి హెచ్ జాన్సీ రాణి అధ్యక్షతన నిర్వహించగా సమావేశంలో పెద్ద సంఖ్యలో పిల్లల తల్లిదండ్రులు హాజరయ్యారు . ప్రిన్సిపల్ ఝాన్సీ రాణి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ .. తల్లిదండ్రులకు విద్యార్థుల ప్రవర్తన, చదువు పట్ల ఆసక్తి క్రమశిక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు.పిల్లలు పాఠశాలలో నేర్చుకున్న విషయాలను ఇంట్లో కూడా పునరావృతం చేసేలా ప్రయత్నించాలి , మొబైల్ ఫోన్ వినియోగాన్ని పరిమితం చేసి, టెలివిజన్ సోషల్ మీడియా వినియోగంపై తగిన నియంత్రణ చేయాలి . పిల్లలతో రోజూ కొంతసేపు మాట్లాడి, వారి సమస్యలు, అభిరుచులు తెలుసుకోవాలి . తల్లిదండ్రుల ప్రేమతో పాటు క్రమశిక్షణ కూడా అవసరం, అలాగే విద్యార్థుల ఆరోగ్యం, సమయపాలన,పాఠశాలహాజరు విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## కాంగ్రెస్ బాకీ కార్డు కార్యక్రమంలో

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి



**అక్టోబర్ 10 (జనం సాక్షి):**పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం శుక్రవారం రోజు ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాలలో "కాంగ్రెస్ బాకీ కార్డు" ఇంటింటికి అందజేసే కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా పెద్దాపూర్,అక్కంపేట, గ్రామాల్లో జరిగే కార్యక్రమానికి ఆత్మకూరు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి హాజరై మాట్లాడుతూ మేము మీకు ఇచ్చే కాంగ్రెస్ బాకీ కార్డు లో ఉన్న ప్రతీ నయాపైసాతో సహా మీకు రావాలని, హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ నాయకులను నిలదీసి అడగాలని పిలుపునిచ్చారు.మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి మాట్లాడుతూ బి సి లకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్లో హామీ ఇచ్చి మన రాష్ట్ర పరిధిలో కాదని తెలిసి కూడా జి ఓ.నెంబర్ 9 ను తీసి బి సి.లను మోసం చేసారని, 56 సార్లు డిల్లీ పోయిన రేవంత్ రెడ్డి 57వ సారి పోయి రాహుల్ గాంధీ తో పార్లమెంట్ లో బిల్లు పెట్టించే విదంగా ఒత్తిడిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు కాంతాల కేశవరెడ్డి, బొల్లబోయిన రవియాదవ్, పెద్దాపూర్ మాజీ సర్పంచ్ సావురే రాజేశ్వరరావు మండల యూత్ అధ్యక్షుడు బత్తిని వంశీ గౌడ్ ఆయా గ్రామాల అధ్యక్ష, కార్యదర్శిలు,మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన హామీ పై కట్టుబడి ఉన్న కాంగ్రెస్

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



**శాయంపేట, అక్టోబర్ 10 (జనం సాక్షి)**న్యాయస్థానాల నుండి ఎలాంటి స్పందన ఉన్నా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ,ఇచ్చిన హామీపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొప్పుల, జోగంపల్లి, పెద్ద కొడెపాక ,గోవిందపూర్, హుస్సేన్ పల్లి ,పత్తిపాక గ్రామాలలో ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో కేంద్రం ఓటు చోరికి పాల్పడుతుందని ప్రజల సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శాస్త్రీయంగా కులగణన చేసి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, శాసనసభలో బిల్లు పాస్ చేయించి గవర్నర్, రాష్ట్రపతికి పంపిస్తే బిజెపి అడ్డుకుందని ఆరోపించారు. అలాగే 2019 స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రిజర్వేషన్లను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 50 శాతం మించకుండా కుదించిందని అన్నారు. ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ కులగనన చేసి రిజర్వేషన్లు పెంచాల్సి ఉండగా ఎందుకు పెంచలేదో బీసీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి, బీఆర్ఎస్ లు బీసీల వ్యతిరేక పార్టీలుగా మిగిలిపోయాయని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఓటు చోరీ చేస్తుందని, ఓటు చోరి ఆపాలంటూ రాహుల్ గాంధీ గారు చేస్తున్న ఓటు చోరీ పోరాటానికిమద్దతుగా ప్రజల వద్ద సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి ,చిందం రవి, చిట్టి రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఏజెంట్ జాజుల శ్రీనివాస్ బీజేపీ పార్టీ పై నిందలు వేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు



**ఏటూరునాగారం,అక్టోబర్ 10(జనంసాక్షి).** శుక్రవారం మండల కేంద్రం లో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు వినుకొల్లా చక్రవర్తి ఆధ్వర్యంలో బిజెపి ముఖ్య కార్యకర్తల నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా జాడి రామరాజు నేత హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ బిసి లకు 42% రిజర్వేషన్ పైన హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీ నాయకులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కు దిమ్మ తిరిగిందని అన్నారు. కాంగ్రెస్ బీసీ ఉద్యమ నాయకుడు జాజుల శ్రీనివాస్ ను ఏజెంట్ గా పెట్టుకొని బలహీన వర్గాల ప్రజలను బీజేపీ పార్టీ దూరం చెయ్యాలనే ఉద్దేశ్యం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. బీజేపీ పార్టీ ఈరోజు కూడా బీసీ లకు 42%శాతం రిజర్వేషన్ ను సమర్ధించింది కానీ బీసీ లను అడ్డుపెట్టుకొని కొని ముస్లింలను బీసీ కులల జాబితాలో చేర్చి బీసీలకు అన్యాయం చెయ్యాలని చూసిందని అన్నారు. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ ఏజెంట్ ల వ్యవరస్తున్నా జాజుల శ్రీనివాస్ భారత రాజ్యాంగం పుస్తకంను చూసి మాట్లాడం కాదు చదివి అర్థం చేసుకొని రాజ్యాంగం లో పొందపార్చిన ఆర్డినేన్స్ చట్టలపై అహగాహనా తో మాట్లాడాలి కానీ కాంగ్రెస్ ఏజెంట్ లా వ్యవరస్తూ బీసీ ఓటు బ్యాంక్ రాజకీయం చెయ్యడం ఏమిటీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్యాకేజ్ మాట్లాడుకొని కాంగ్రెస్ తో ఒప్పందం కుదరుచుకొని పని చేసిన మీకు భారతీయ జనతా పార్టీ ని విమర్శలు చేసే నైతిక హక్కు లేదని అన్నారు. రేవంత్ రెడ్డి దగ్గర ప్యాకేజి మాట్లాడుకొని పని చేస్తున్నా శ్రీనివాస్ కు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ పెంచినప్పుడు ఎస్సీ, ఎస్టీ జనాభా ప్రతి పదికన రిజర్వేషన్ ఎందుకు కోరడం లేదో జాజుల శ్రీనివాస్ చెప్పాలని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం జనాభా ప్రతి పదికన రిజర్వేషన్ ప్రకటన చేస్తే ఎస్సీ, ఎస్టీ లకు 44% రిజర్వేషన్ కల్పించాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత అన్నారు. ఈ సమావేశం గిరిజన మోర్చా అధ్యక్షులు గండేపల్లి సత్యం, దళిత మోర్చా అధ్యక్షులు వావిలాల జనార్ధన్, మండల ప్రధాన కార్యదర్శి కర్నె సంపత్, ఉపాధ్యక్షులు దుర్గం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**ములుగు ప్రతినిధి,అక్టోబర్ 10(జనంసాక్షి ).** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను గ్రామాల్లో యువజన కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని యువజన కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి సూచించారు. మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య ఆదేశాల మేరకు శుక్రవారం వెంకటాపూర్ మండలంలోని అందుగుల మేది గ్రామం లో యువజన కాంగ్రెస్ వెంకటాపూర్ మండల అధ్యక్షుడు కట్టెకోల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి మారం సుమన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో యువజన కాంగ్రెస్ నాయకుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పాత్ర పోషించాలని కోరారు. ముఖ్యంగా యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని అన్నారు. ప్రజా సంక్షేమ%శీ% ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంటే టిఆర్ఎస్ పార్టీ ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ప్రజలకు అర్థమవుతుందని పేర్కొన్నారు. అనంతరం సుమన్ రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులతో సమావేశమై భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. అదేవిధంగా గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి సీతక్క సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ వెంకటాపూర్ మండల అధ్యక్షుడు కట్టే కొల్ల వెంకటేష్ తో పాటు యూత్ నాయకులు మేకల రాజేష్, బత్తుల గణేష్, పల్లగొండ శ్యామ్, పనికల రాజు, వెంకట స్వామి, బీరెల్లి రవితేజ, బండ నితిన్, రాకేష్, శ్రీను, రాజు, లక్ష్మీనారాయణ, రాజేష్, వంశీ, మహేశ్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవమును పురస్కరించుకొని




**ఆత్మకూరు, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):**ఆత్మకూర్ సెయింట్ థెరిసా పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మానసిక ఒత్తిడిలకు గురికాకుండా ఒక లక్ష్యం వైపు పయనించాలని,చదువు మీద శ్రద్ధ పెట్టడం తో పాటు మానసిక ఉల్లాసమైన ఆటలపై, పాటలపై, కూడా శ్రద్ధ పెట్టాలని సూచించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష సాధన దిశగా కృషి చేయాలన్నారు. మానసిక ఆరోగ్య సమస్య చెప్పుకోవడానికి వెనకాడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కూచనపల్లి ప్రహసిత్ మాట్లాడుతూ సమస్యల పట్ల ఓపెన్ మైండ్ సెట్ కలిగి ఉండాలని పేర్కొన్నారు . నిద్రలేమి, చదువు పట్ల టెన్షన్, ఆహారపు విధానాలలో మార్పులు, నిరంతరము విచారం వంటి వాటివల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. పిల్లలు ఎక్కువగా ఒంటరిగా చదవకుండా గ్రూప్ డిస్కషన్ చేసుకుంటూ చదవాలని సూచించారు, పరీక్షలు అనగానే భయపడకుండా ఒక ప్రణాళిక ప్రకారంగా పరీక్షలకు ప్రిపేర్ అవ్వాలని అలాగే పరీక్షలలో పాస్ అవుతామా, ఫెయిల్ అవుతామా అని భయపడకుండా పట్టుదలతో చదవాలని సూచించారు. విద్యార్థులు ఎక్కువగా ఒత్తిడికి లోన్ కాకుండా ఉండాలని, అలాగే ఒక లక్ష్యంతో ముందుకెళ్లాలని సూచించారు. ఎవరికైనా భయం ఆందోళన కలిగిన ఏమీ అయినా ఆత్మహత్య ఆలోచన అనిపించిన 14416 టెలి మానస్ కి కాల్ చేసి మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోవచ్చా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ ఇక్తాధర్ అహ్మద్, ఆత్మకూరు మెడికల్ ఆఫీసర్ స్పందన, పాఠశాల హెడ్ మిస్ట్రెస్ సిస్టర్ జాయిస్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జునేడి, హెల్త్ సూపర్వైజర్స్ కె. కార్యకర్తలు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రిప్పు పరికరాలు ఇనుపసమాన దుకాణాల్లో అమ్మకాలు రైతుల్లో ఆవేదన



## మండల అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ప్రశ్నలు...

**భీమదేవరపల్లి:అక్టోబర్ 10(జనం సాక్షి):**ప్రభుత్వం రైతుల పంటల దిగుబడి పెంచేందుకు సబ్సిడీతో అందిస్తున్న డ్రిప్ పరికరాలు ఇప్పుడు ఇనుపసమాన దుకాణాల్లో అమ్మకానికి చేరడం భీమదేవరపల్లి మండలంలో సంచలనంగా మారింది. ముల్కనూర్ గ్రామంలో ప్రభుత్వం పంపిణీ చేసిన డ్రిప్పు పైపులు పరికరాలను కొంతమంది రైతులు వినియోగించకుండా ఇనుపసమాన దుకాణాలకు విక్రయించారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ విషయం గ్రామంలో పెద్ద చర్చనీయాంశంగా మారింది.ప్రభుత్వం ఇచ్చిన పరికరాలు మార్కెట్‌కి ఎలా చేరాయి?అంటూ ప్రజలు మండల అర్టికల్చర్,వ్యవసాయ, అధికారుల పై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన సబ్సిడీ పరికరాలు ఇలా అక్రమంగా అమ్ముడవుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.మండల వ్యవసాయ అధికారి గ్రామాల పర్యటనలు నిర్వహించకపోవడం, పంపిణీ చేసిన పరికరాల వినియోగంపై పర్యవేక్షణ లేకపోవడమే ఇలాంటి దుర్వినియోగాలకు కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనార్థం ఇచ్చిన సామగ్రి ఇనుపసామాన్ దుకాణాల్లో అమ్ముడవల్లతీవ్రంగా ఖండించదగిన విషయం అని రైతులు అక్కడక్కడ వపోతున్నారు. రైతుల సంక్షేమం కోసం అందించే సబ్సిడీ పరికరాలు ఇలా అనవసరంగా అమ్మేస్తుంటే హార్టికల్చర్,వ్యవసాయ, అధికారి ఏమి చేస్తున్నారనే ప్రశ్న ప్రజల్లో గుసగుసగా మారింది.ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని మసకబార్చే ఈ చర్యను రైతులు తీవ్రంగా ఖండించారు.వెంటనే విచారణ జరిపించాలి రైతుల డిమాండ్... పంటల దిగుబడి పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం అందించిన డ్రిప్పు పరికరాలు నల్లబజారుకు వెళ్లడం పట్ల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమాలపై మండల మరియు పై అధికారులు వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయంపై మండల అర్టికల్చర్ అధికారిని సంప్రదించేందుకు ఫోన్ చేసినా స్పందన రాలేదు.

# సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



## తహసిల్దార్ జాలీ సునీతా రెడ్డి

చిట్యాల /మొగుళ్లపల్లి (జనంసాక్షి) సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల తహసిల్దార్ జాలీ సునీత రెడ్డి తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రారంభమై 20 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా ఆర్టిఐ వార్షికోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జాలీ సునీతా రెడ్డి ఆర్టిఐ వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రజలను, అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలు కట్టే పన్నుల ద్వారా ఏర్పడే ప్రభుత్వ నిధి దుర్వినియోగం కాకుండా, ప్రభుత్వ నిధి వివరాలను ప్రజలు, పౌరులు తెలుసుకునే విధంగా అక్టోబర్ 2, 2005న కేంద్ర ప్రభుత్వం ఆర్టిఐ చట్టాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. ఆర్టిఐ చట్టం ఏర్పడి ఇప్పటికి 20 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులు ఎవరైనా సరే ఆర్టిఐ చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి పౌరునికి 30 రోజుల వ్యవధిలో సమాచారాన్ని అందించాలని, ఆర్టిఐ చట్టం ద్వారా సమాచారం కొరకు దరఖాస్తు చేసుకున్న పౌరులు సమాచారానికి సంబంధించిన జిరాక్స్ కాపీలకు డబ్బులు భరించాల్సి ఉంటుందన్నారు. లేనియెడల సమాచారం ఇచ్చే అధికారికి 30 రోజులు దాటిన తర్వాత మెమోలు ఇవ్వడానికి అవకాశం లేదన్నారు. ఆర్టిఐ ద్వారా దరఖాస్తు చేసుకునే పౌరులు ప్రజలకు ఉపయోగకరంగా ఉండే సమాచారాన్ని తీసుకోవాలని, సమాచారం పారదర్శకంగా ఉండాలన్నారు. అలాగే ఆర్టీఐ ద్వారా కొన్ని సంఘాలు ప్రజలను ఉత్తేజపరుస్తూ..సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ హక్కును ప్రతి ఒక్క పౌరుడు పారదర్శకంగా ఉపయోగించుకోవాలన్నారు.

# గుడుంబా అమ్మకానికి వస్తుండగా దంపతులు అరెస్ట్



**ఆత్మకూరు, సెప్టెంబర్ 10 (జనం సాక్షి):**అక్రమ గుడుంబా వ్యాపారంపై పోలీసులు మరోసారి కఠిన చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం 10.45 గంటల సమయంలో ఆత్మకూరు ఎఎస్ఐ ఎం.రవీందర్ రెడ్డి, కానిస్టేబుళ్లు డి.రమేష్, బి.అనిల్ రెడ్డి, చి.రమాదేవి లు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, పోచమ్మ గుడి సమీపంలో హొండా షైన్ బైక్ (నంబర్ %ూ-24-ఙ%-8772) పై వస్తున్న ఓ దంపతులు అనుమానాస్పదంగా కనిపించారు.వారిని ఆపి విచారించగా, వారు నందిగామ గ్రామానికి చెందిన భూక్యా దాసు (45), అతని భార్య భూక్యా కళ్యాణి (40) అని తేలింది. వారు ఇంట్లో గుడుంబా కాచుకొని, ఆత్మకూరులో ఒక్కో లీటర్‌ను రూ.200కి విక్రయించడానికి వస్తున్నామని అంగీకరించారు.పోలీసులు వారి వద్ద నుంచి మొత్తం 50 లీటర్ల గుడుంబా (25 ప్యాకెట్లు) సుమారు రూ.10,000 విలువైన సరుకును, అలాగే వాహనాన్ని సీజ్ చేశారు.అరెస్ట్ చేసిన దంపతులను తదుపరి చర్యల నిమిత్తం ఎస్ఐ పి.తిరుపతి కి అప్పగించి, కేసు నమోదు చేసి పరకాల కోర్టుకు జ్యుడీషియల్ రిమాండ్‌కి తరలించారు.

# క్రీడాకారులకు వాలీబాల్, నెట్టు అందజేత



**ఏటూరునాగారం,అక్టోబర్ 10(జనంసాక్షి).**మండలంలోని శంకరాజు పల్లి గ్రామానికి చెందిన క్రీడాకారులకు వాలీబాల్ మరియు నెట్ ను రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ శుక్రవారం అందజేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ క్రీడలు యువతకు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కలిగిస్తాయని, క్రీడలు జట్టు స్ఫూర్తిని, సహకారాన్ని నేర్పుతాయని, యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొంటే భవిష్యత్తు మెరుగవుతుందని, క్రీడలు ఒత్తిడిని తగ్గిస్తాయని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. గెలుపు ఓటములు సహజమని అన్నారు. ఈ కార్యక్రమంలో తాటి నీలాద్రి, పొలం వెంకటేష్, గడబోయిన రంజిత్, అత్కూరి నేతాజీ, గడిగా శ్రీకాంత్, తోలేం అర్జున్, గోదు ముకుందరరావు, పొలం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 32 మిస్సింగ్ మొబైల్స్ రికవరీ చేసిన పోలీసులు

## సెల్ ఫోన్స్ యజమానులకు అందజేత



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 10 (జనం సాక్షి)** వరంగల్ పోలీసులు సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా రూపాయలు 6,80,000/- (రూపాయలు ఆరు లక్షల ఎనభై వేల) విలువ గల 32 మిస్సింగ్ మొబైల్ ఫోన్లను విజయవంతంగా ట్రేస్ చేసి రికవరీ చేశారు. ఈ కార్యక్రమం ఏసిపి శుభం నగరాలి, మట్టవాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్ వారి చురుకైన పర్యవేక్షణలో నిర్వహించబడింది.పోలీస్ కానిస్టేబుల్ సుమన్, మట్వాడ పోలీస్ స్టేషన్కు చెందిన వారు, సి ఈ ఐ ఆర్ సిస్టమ్‌ను సమర్థవంతంగా ఉపయోగించి మిస్సింగ్ మరియు దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను గుర్తించి ట్రేస్ చేశారు. రికవర్ చేసిన మొబైల్ ఫోన్లు శుక్రవారం సరైన ధృవీకరణ అనంతరం వారి యజమానులకుతిరిగిఅప్పగించబడ్డాయి.గమనించదగ్గ విషయం ఏమనగా, ఇంతకుముందు కూడా వరంగల్ పోలీసులు 200 కుపైగా మిస్సింగ్ మొబైల్ ఫోన్లను సాంకేతిక ఆధారిత కృషి ద్వారా ట్రేస్ చేసి వాటిని యజమానులకు తిరిగి అందజేశారు.ప్రజలకు తెలియజేయదలచినది ఏమనగా, మొబైల్ ఫోన్ పోయినప్పుడు లేదా దొంగిలించబడినప్పుడు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో కంప్లయింట్ నమోదు చేయవచ్చు. ఈ పోర్టల్ ద్వారా పోయిన లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను బ్లాక్ చేయడం, దుర్వినియోగాన్ని నివారించడం, మరియు పోలీస్ శాఖ సమన్వయ కృషి ద్వారా తిరిగి పొందడం సాధ్యమవుతుంది.వరంగల్ పోలీసులు ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ సందర్భంగా ఐఏస్పి శుభం నగరాలే మాట్లాడుతూ మొబైల్ ఐఎంఈఐ నంబర్‌ను నమోదు చేసుకొని భద్రంగా ఉంచుకోవాలన్నారు.మొబైల్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. యజమాన్యం మరియు ఐ ఎం ఈ ఐ వివరాలు నిర్ధారించకుండా సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనుగోలు చేయవద్దన్నారు.ఈ విజయవంతమైన రికవరీ వరంగల్ పోలీసుల సాంకేతిక ఆధారిత పోలీసింగ్, ప్రజాసేవా దృక్పథం, మరియు ప్రజల భద్రత, ఆస్తి పరిరక్షణ పట్ల ఉన్న అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది.

# స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికల నిర్వహించాలి

**పాలకుర్తి అక్టోబర్ 10 (జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్. మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో 9తో నాటకం ఆడుతూ చెల్లని జీవో ఇచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుంటే బీసీ సంఘాలు తిరగబడతారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కుల్చుతారని హెచ్చరించారు.బీసీ బిడ్డల నోటికాడి బుక్కను గుంజుకోవద్దని, బీసీ రిజర్వేషన్లతో నయవంచన చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఎన్నికల్లో 6 గ్యారెంటీలతో ఒకసారి మోసం చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి బీసీ రిజర్వేషన్లతో మరోసారి తెలంగాణ సమాజాన్ని మోసం చేశారని చెప్పారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు పాము శ్రీనివాస్. మాచర్ల ఎల్లయ్య, కర్ణాకర్ రెడ్డి. కత్తి సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలి



**నడికూడ, అక్టోబర్ 10 (జనం సాక్షి):**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇస్తానన్న ఆరు గ్యారెంటీలను ఇవ్వకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి అన్నారు. శుక్రవారం రోజున పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలకు అందించాల్సిన మొత్తాన్ని బాకి కార్డుల రూపంలో ప్రతి ఒక్కరికి అందజేసి కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త తానే అభ్యర్థిగా భావించి బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధా న కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్రకులాలు చేస్తున్న కుట్రలను బీసీలు తిప్పికొట్టాలి



**నల్లబెల్లి, అక్టోబర్ 10 (జనంసాక్షి):** బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా అగ్రకులాలు చేస్తున్న కుట్రలను బీసీ కులాలు తిప్పి కొట్టాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. బీసీ కులాలకు జరుగుతున్న అన్యాయం పై మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్లే రాష్ట్రంలో అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయని విమర్శించారు. బీసీల రిజర్వేషన్లు అమలు జరగాలంటే తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడం ఒకటే మార్గమనీ తెలిసినా రేవంత్ సర్కారు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకుండా కాలయాపన చేసిందని ఆరోపించారు. ఇప్పటికైనా రాజకీయాలకతీతంగా బీసీలంతా ఏకమై బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి, బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ కడియాల క్రాంతి కుమార్, మండల నాయకులు లింగయ్య, ఐలయ్య, రమేష్, శీను పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



**మహబూబాబాద్, అక్టోబర్ 10(జనం సాక్షి):**ఇనుగుర్తి మండలో బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని. నూతన కార్యాలయాన్ని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతకాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసి, ఈ మోసపూరిత కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలతో అధికారం లోకి వచ్చి 22 నెలలు ఆయినా ఇచ్చిన హామీలు నరవేర్చక పోవటంతో నేడు ప్రజలకి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసి రానున్న ఎలక్షన్లలో ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు ఈ కార్డు చూపించి ఈ హామీలు ఏమయ్యాయి అని నిలదియాల్సిందిగ ప్రజలకు పిలుపునిచ్చారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు మీ పవిత్రమైన ఓటు కారు గుర్తుకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పీహెచ్చీ ఆధ్వర్యంలో డ్రై డే. ఫ్రైడే కార్యక్రమం

**మహదేవపూర్: అక్టోబర్ 10 (జనంసాక్షి).** డిఎం అండ్ డిచ్ ఓ. మధుసూదన్. ఆదేశాల మేరకు ఎన్ సి వి బి డి సి ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి. కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సుస్మిత ఆధ్వర్యంలో కాళేశ్వరం పరిధిలోని పలు గ్రామాలలో వైద్య సిబ్బంది డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం రోజున కాళేశ్వరం,బ్రాహ్మణ పల్లి , బొమ్మాపూర్, అన్నారం వర్ష కాల సీజన్లో అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో ప్రతిశుక్రవారం, మంగళవారం వైద్య సిబ్బంది. డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించి. దోమలు మంచి నీటి నిల్వ లో తెమోపాస్ బాటిల్ ద్వారా పిచికారి చేస్తూ, ఆయిల్ బాల్స్ అరగుంటనీటిలో ఒకటి చొప్పున వేసి, దోమల వృద్ధి కంట్రోల్ చేయటం జరిగింది. అలాగే దోమలు మూతలేని నీటి పాత్రలలో గుడ్లు పెట్టి గ్రుడ్డు, లార్వా, ప్యూప, ప్రౌఢ దశలుగామార్పుచెంది దోమగమారి వ్యాదులనుకలుగజేస్తాయని. ప్రతి ఇంటి పరిసర ప్రాంతాలలో అనవసరమైనటువంటి ప్లాస్టిక్ డబ్బాలలో నీటినిల్వలు లేకుండా ఉండాలనీ ప్రజల్లో అవగాహన కలిపించటం జరిగింది.ఈ వర్షకాల సీజన్ గడిసిన కొద్దిరోజుల తరువాత వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రతి ఇంటి పరిసరాల ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచుకోని దోమలు కుట్టకుండ దోమతెరలు,వాడాలని ప్రజలకు సూచించారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ హరిణి. డాక్టర్ వినయ్. డాక్టర్ రమ్య. ఎన్ సి వి బి డి సి ఎన్ ఎల్ ఈ పిమండల్ నోడల్ పర్సన్ హెల్త్ అసిస్టెంట్ అడప ఏఎన్ఎంలు. ఆశ వర్కర్లు. ఉన్నారు.



# పొగాకు వినియోగంతో ఏటా పెరుగుతున్న మరణాలు

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్**



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 10(జనం సాక్షి):**భారతదేశంలో నివారించగల వ్యాధులు, మరణాలకు పొగాకు వినియోగం ప్రధాన కారణాలలో ఒకటిగా ఉందని దీని ఫలితంగా ఏటా 13.5 లక్షల మరణాలు సంభవిస్తున్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ పేర్కొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యలయంలో జాతీయ యువజన పొగాకు రహిత 3.0 కంపెన్ బాగంగా జరిగిన కార్యక్రమము లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఆందోళనకరంగా, పొగాకు వినియోగం చిన్న వయస్సులోనే ప్రారంభమవుతుందని పేర్కొంటూ కొన్ని రాష్ట్రాల్లో పొగాకు వినియోగం ప్రారంభించే వయస్సు ఏడు సంవత్సరాల కంటే తక్కువగా ఉందని ఇది చాలా ఆందోళనకరమైనదన్నారు.పొగాకు నియంత్రణకు నిబద్ధత, పొగాకు రహిత తరం అనే దార్శనికతకు అనుగుణంగా, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 2023 నుండి వార్షిక పొగాకు రహిత యువ ప్రచారాన్ని ప్రారంభించినదని, భారతదేశంలోని యువత పొగాకు వాడకాన్ని నిరోధించడానికి లేదా మానేయడానికి వారికి అవగాహన కల్పించడం మరియు సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన తెలిపారు. పొగాకు రహిత విద్యా సంస్థలు మరియు పొగాకు రహిత గ్రామాలను వారి యొక్క సమ్మతిని పెంచాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మీనారాయణ, ఇన్చార్జి ఏవో డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ విజయ్ కుమార్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విధ్యా బోధకులు కె వి రాజు, శారధ, గీత, సీనియర్ అసిస్టెంట్ అనిల్ బాబు, రవి చందర్, జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, సుస్మిత, తబసుమ్ శరీన్, ప్రశాంత్, రాకేష్ కుమార్, హరిబాబు, మానస తదితరులు పాల్గొన్నారు.

# ఏనుమాముల మార్కెట్ యార్డును పరిశీలించి రైతులతో చర్చించిన కలెక్టర్



**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 10 (జనం సాక్షి):**వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మొక్కజొన్న, పప్పుధాన్యాలు, పత్తి రైతులతో . మొక్కజొన్న నాణ్యతను, పత్తి రైతుల లాట్ ధరలను వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద రైతులతో మాట్లాడి మార్కెట్లోని మొక్కజొన్నను ఇతర ఉత్పత్తులను పరిశీలి ంచారు. శుక్రవారం ఏనుమాముల మార్కెట్ యార్డులో తిరిగి రైతులతో పలు విషయా లను చర్చించారు.ఊహించని వర్షాల కారణంగా పత్తి పంట నాణ్యత దెబ్బతిందని, ఈ సమస్య కారణంగా తేమ శాతం 12% నుండి 20%కి పెరిగిందని, పత్తి రైతులు ఎం ఎస్ పి సేకరణను ప్రారంభించాలని కలెక్టర్ ను కోరారు. మార్కెట్ యార్డ్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిసిఐ కార్యకలాపాలు, ఎం ఎస్ పి వాల్ పోస్టర్లను ఆవిష్కరి ంచారు. హెల్ప్ డెస్క్ సౌకర్యాన్ని ఏర్పాటుచేసి రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను తీసుకురావడానికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. చలువ పందిళ్ళు వంటి తాత్కాలిక షెడ్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటుచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, సెక్రటరీ , యార్డ్ సిబ్బంది, చాంబర్ ఆఫ్ కామర్స్ మరియు పరిశ్రమ సభ్యులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం అమలు ప్రతి ఒక్కరి బాధ్యత



## నిబంధనల ప్రకారం టపాసుల దుకాణాలు నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్

**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 10(జనం సాక్షి):** శుక్రవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, అధ్యక్షతన దీపావళి పండుగ, సమాచార హక్కు చట్టం అమలు పై రెవెన్యూ డివిజనల్ అధికారులు, డి.ఎస్.పి తిరుపతిరావు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు సంబంధిత అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వం సూచించిన ప్రకారం టపాసుల దుకాణాలను ఏర్పాటు చేయాలని, సంబంధిత దుకాణదారులకు తగిన రక్షణలు పాటిస్తూ టపాసులను జాగ్రత్తగా అమ్మకాలు కొనసాగించాలని, అమ్మకాలు జరిగే ప్రదేశంలో ఫైర్ సేఫ్టీ, విద్యుత్ సేఫ్టీ, నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అమ్మకాల కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మున్సిపల్, రెవెన్యూ, ఫైర్ సంబంధిత విభాగాలు సమన్వయంతో కలిసి పని చేయాలని ఆదేశించారు. ప్రజలు టపాసులు కాల్చే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన అన్ని విభాగాల అధికారుల అభిప్రాయాలను సేకరించి అందుకు అనుగుణంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.సమాచార హక్కు చట్టం - 2005, అమలు వారోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ వారి వారి విభాగాలకు చెందిన సమాచార దరఖాస్తులను త్వరితగతిన దరఖాస్తుదారులకు పారదర్శకంగా, వేగంగా సమాచారం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందని అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా సమాచార వారోత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు జిల్లాలో అవగాహన కార్యక్రమం నిర్వహించి హాజరైన అధికారులతో సమాచార హక్కు చట్టం ప్రతిజ్ఞను చేశారు, ఈ కార్యక్రమంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిఎస్పి తిరుపతిరావు, డిపిఓ హరిప్రసాద్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్, మరిపెడ, తొర్రూరు, మహబూబాబాద్ కేసముద్రం, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాఘవరెడ్డి, స్టేషన్ హౌస్ ఫైర్ ఇన్స్పెక్టర్ మోహన్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి భూమి కబ్జాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం: ఏఐటీయూసీ



**బెల్లంపల్లి, అక్టోబర్ 10, (జనంసాక్షి)**సింగరేణి భూమిని కబ్జా చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఏఐటీయూసీ నాయకులు అన్నారు. శుక్రవారం మందమర్రి జీఎంకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ స్వామి మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ వెనకాల గల సౌత్ కాస్కట్ గనికి సంబంధించిన భూమి కబ్జా కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. భూమిని పూర్తిగా సింగరేణి స్వాధీనంలోకి తీసుకోవాలన్నారు. 1928లో సింగరేణి బొగ్గు గనులు ప్రారంభించిందన్నారు. పట్టణంలో అనేక బొగ్గు గనులతో, కార్మిక బస్తీలతో నిండు పున్నమి చంద్రునిలా పట్టణం వికసించేదన్నారు. సింగరేణి కంపెనీకి 80 సంవత్సరాలుగా సిరులు అందించిన పట్టణంలో బజార్ ఏరియాకు సౌత్ కాస్కట్ బొగ్గు గని నడిచిందని, ఈ గనికి అనుకొని క్యాంటీన్, ఎస్ఎంపిసి ఆఫీస్, కోల్ శాంపిల్ ఆఫీస్, సివిల్ డిపార్ట్మెంట్, లాంప్ క్యాబిన్ కార్యాలయం ఉండేవన్నారు. కన్యకా పరమేశ్వరి దేవాలయం, పద్మశాలి ఫంక్షన్ హాల్ స్థలంలో సివిల్ డిపార్ట్మెంట్ కాంట్రాక్టు, క్యాజువల్ వర్కర్స్ ను డిస్ట్రిబ్యూషన్ చేసే ఆఫీసు, సిమెంట్ పోల్స్, సిమెంట్ ఇటుకలు ఈ స్థలంలో తయారు చేసేవారన్నారు. సింగరేణి అధికారులు గతంలో పనిచేసిన వారు ఇట్టి స్థలాన్ని రెండు దేవాలయాలకు ఇచ్చారని, పద్మశాలి భవన్లో ఇప్పటికే సింగరేణి యాజమాన్యం ఇచ్చిన స్థలం కాంపౌండ్ వాల్ లోపల ఇంకా ఖాళీ స్థలం ఉన్నప్పటికీ కాంపౌండ్ వాల్ అవతల దేవుని విగ్రహాల పేరట పూజలు చేయడం అంటేనే ఖాళీ స్థలాన్ని కబ్జా చేయడం సమంజసంగా లేదన్నారు. ఈ విషయంలో సింగరేణి యాజమాన్యం, సింగరేణి అధికారులు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని ఎమ్మెల్యేపై వాస్తవాలను అర్థం చేసుకొని అట్టి స్థలాన్ని ఖాళీ చేయించడానికి సింగరేణి యాజమాన్యానికి సహకరించాలన్నారు. కబ్జాదారులను ప్రోత్సహించడం ఏమాత్రం భావ్యం కాదన్నారు. సింగరేణి సీఎండీ వాస్తవాలను తెలుసుకోవాలన్నారు. కొన్ని సంవత్సరాల క్రితం ఉత్పత్తి, ఉత్పాదకత అవసరాల రీత్యా ఏర్పాటు చేసిన ఎక్స్ప్లోరేషన్ డివిజన్ ఆఫీసు, ఏజెంట్ ఆఫీసు, వర్క్ షాప్, పవరోజ్, ఓల్డ్ సిఎస్పి, మమ్మద్ హుస్సేన్ షెడ్ టింబర్ యాడు, ఓల్డ్ జిఎం ఆఫీస్, టింబర్ డిపార్ట్మెంట్ ఆఫీస్ లు ఉన్న భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. సింగరేణి స్థలాలను కబ్జాకోరుల నుండి కాపాడాలని, పద్మశాలి భవన్ ముందు నిర్మించిన అక్రమ కట్టడాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, చిప్ప నరసయ్య, బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, జిల్లా అధ్యక్షుడు కొంకుల రాజేష్, జిల్లా సమితి సభ్యుడు రత్నం రాజం, పట్టణ కోశాధికారి మంతన రమేష్, నాయకుడు రత్నం ఐలన్న తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనించండి

## ప్రతి ఒక్క నిందితుడి వేలిముద్రలను సేకరించండి

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి):** జిల్లాలో ఉన్న ప్రతీ రౌడీ షీటర్ల పట్ల ఎప్పటికప్పుడు ప్రవర్తననుగమనిస్తూ ఉండాలని అదే విధంగా నేరాలకు పాల్పడే నేరస్తుల వేలి ముద్రలను తప్పకుండాసకరించాలని జిల్లా ఎస్పీఅఖిల్ మహాజన్ మరోసారి జిల్లా పోలీసు యంత్రాంగానికి హెచ్చరికలు జారీ చేశారు. అమాయక ప్రజలను వేధించే, హింసించే మరియు వారి వద్ద దౌర్జన్యంతో డబ్బులు వసూలు చేసే రౌడీ షీటర్ల, సస్పెక్ట్ షీటర్ల లను, కేడీ లను ఉక్కు పాదంతో అణచివేసే చర్యలను జిల్లా పోలీసు యంత్రాంగం చేపట్టిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. శుక్రవారం ఆదిలాబాద్ సబ్ డివిషనల్ అధికారులతో ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లోని సమావేశ మందిరం తో మరియు ఉట్నూర్ సబ్ డివిజనల్ అధికారులతో ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ నందు వేరువేరుగా సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా నిర్మాణానికి ప్రతి ఒక్క పోలీసు పూర్తిస్థాయిలో కృషి చేయాలని సూచించారు. ఈ సంవత్సరం జిల్లాలో దాదాపు 141 కేసులలో 290 మంది నిందితులను అరెస్టు చేయగా వారి వద్ద నుండి దాదాపు 40 కిలోల గంజాయి 2200 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గంజాయి రవాణా చేసిన పండించిన వ్యాపారం చేసిన సేవించిన చట్టపరంగా కఠిన చర్యలతో అణచివేయడం జరుగుతుందని తెలిపారు. గంజాయి యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, గంజాయి వల్ల ప్రభుత్వ పథకాలు రాకుండా ఉంటాయని పండించిన వారు చట్ట ప్రకారం జైలుకు వెళ్లాల్సిందే అని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో రౌడీలు సస్పెక్ట్ లు ప్రతివారం తనిఖీ చేస్తూ వారి కదలికలను పరిశీలించాలని, ఎలాంటి సందర్భంలోనైనా అమాయకులను, ప్రజలను హింసించిన, మోసం చేసిన, దౌర్జన్యం చేసిన వారిపై తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో నమోదైన రౌడీ షీటర్లు ఎలాంటి నేరాలలో పాల్గొనకుండా, సత్ప్రవర్తనతో ఉన్న వారిపై రౌడీ షీట్లు ఎత్తివేసే చర్యలు చేపడతామని తెలిపారు. ప్రతి గ్రామం నందు విలేజ్ పోలీస్ అధికారి కీలకంగా వ్యవహరిస్తారని గ్రామాలలో జరుగు రాజకీయ అసాంఘిక కార్యకలాపాలపై పూర్తి సమాచారాన్ని సేకరించి ముందస్తు శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా నిఘా వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న గన్ లైసెన్సుల వివరాలు, ప్రస్తుత పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. నేరం చేసిన ప్రతి ఒక్క నిందితుని వేలిముద్రలను నమోదు చేసి ఆన్లైన్ నందు రికార్డు చేయాలని సూచించారు. గతంలో తరచూ నేరాలకు పాల్పడే వారిపై బైండోవర్లు చేస్తూ కట్టడి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, పట్టణ సిఐలు సర్కిల్ ఇన్స్పెక్టర్లు అన్ని పోలీస్ స్టేషన్ ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎంపిఎఫ్, పెన్షన్ సేవలను వేగవంతం చేయాలి




**భూపాలపల్లి, అక్టోబర్ 10 (జనం సాక్షి):**భూపాలపల్లి ఏరియా సింగరేణి లో జాప్యం లేకుండా సీఎంపిఎఫ్ సేవలను ఉద్యోగులకు త్వరగా అందించేందుకు కృషి చేస్తున్నామని సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి అన్నారు. భూపాలపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. సీఎంపిఎఫ్ , పెన్షన్ కి సంబంధించిన లావాదేవిలు అన్నీ సి - కేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నట్లు తెలిపారు. అలాగే కొత్తగా సీఎంపిఎఫ్ , పెన్షన్ కి సంబంధించిన క్లైమ్స్ ని త్వరగతిన పూర్తి చేయడానికి ప్రయాస్ అనే పద్ధతిని తీసుకువచ్చారు. బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ గా సీఎంపిఎఫ్, పెన్షన్ కి సంబండిచిన క్లైమ్లను సెటిల్ చేస్తున్నామని పారదర్శకంగా పొందవచ్చు, కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భ%శీ%గా భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రయాస్ ద్వారా సిఎంపిఎఫ్ , పెన్షన్ కి సంబంధించిన సమస్యలు సిఎంపిఎఫ్ కమిషనర్ గోవర్ధన్, ఏజిఎం సివిల్ వి.రవికుమార్, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, సీఎంపిఎఫ్ రీజినల్ ఆఫీసు సిబ్బంది, ఇతర పర్సనల్ అధికారులు, అన్నీ గనుల సంక్షేమ అధికారులు, క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య ఉద్యోగుల మౌన దీక్ష

## సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్



**ఖానాపూర్ అక్టోబర్ 10 (జనం సాక్షి)**నియోజకవర్గం కేంద్రంలోని వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రిలో వైద్యులతో పాటు సిబ్బంది మౌన దీక్ష ప్రదర్శించారు. శుక్రవారం ఆసుపత్రి ముందు మౌన దీక్ష చేపట్టిన సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి మాట్లాడారు. గత కొంతకాలంగా వైద్యులతో పాటు సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రతినెల 1వ తేదీ రోజున అందవలసిన జీతం మొదటి వారం రెండవ వారం వరకు అందకపోవడంతో నానా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. వైద్య వృత్తిలో అహర్నిశలు కృషి చేస్తున్న వైద్యులు, సిబ్బందికి వేతనాలు సకాలంలో అందకపోవడం ఏమాత్రం సమంజసం కాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతినెల 1వ తేదీ రోజు వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీ మాధవ్ తో పాటు వైద్యులు ఉపేంద్ర, శైలజ, మమత, సుధీర్, కల్కి, సాయి కృష్ణ, నర్సింగ్ గ్రేడ్ వన్ మేరీ మనీ లతోపాటు స్వరూప, శబ్నం, మమతా, సుజాత, కిరణ్మై, భాగ్యలక్ష్మి, వెంకటమ్మ, కావేరి, షఫీనా తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా వర్క్ షాప్‌ని సందర్శించిన కార్పొరేట్ జిఎం




**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** సింగరేణి జిఎం వర్క్ షాప్స్,ఎనర్జీ మేనేజ్మెంట్ కార్పొరేట్ శ్రీనివాసులు ఏరియా సింగరేణి వర్క్ షాప్ ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా ఇన్చార్జి జిఎం కూర్మ రాజేందర్ మొదటిసారిగా సందర్శనకి వచ్చిన కార్పొరేట్ జిఎం ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఏరియా వర్క్ షాపు పనితీరును కార్పొరేట్ జిఎం సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో గనులకు కావలసిన పంపు మోటర్లు,ట్రాన్స్ఫార్మర్ల మరమ్మత్తులను ఎప్పటికప్పుడు చేస్తూ బొగ్గు ఉత్పత్తికి తోడ్పడాలని,గనులకు,ఏరియాలో అన్ని కాలనీలకు విద్యుత్ సరఫరా అంతరాయం జరగకుండా కావలసిన చర్యలు చేపట్టాలని,ఉద్యోగులందరూ వారికి సంబంధించిన పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్మెంట్స్ ను తప్పనిసరిగా ధరించి రక్షణతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒ టు జిఎం సత్యనారాయణ,ఏరియా ఇంజనీర్ రమణ రావు, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ వెంకటేశ్వర రెడ్డి,ఏరియా వర్క్ షాపు డీజీఎం రవీందర్,ఏరియా స్టోర్స్ డీజీఎం మల్లయ్య,పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, కార్పొరేట్ ఎస్ ఇ నరేంద్ర కుమార్,ఆర్కే 7 గ్రూపు ఇంజనీర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి బీమా చెక్కును అందించిన సీపీ

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 10 (జనం సాక్షి)**రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా 5లక్షల ప్రమాద బీమా చెక్కును కానిస్టేబుల్ భార్య కీర్తికి అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న పి. హాతీరామ్ గత సంవత్సరం మే నెల 10వ తారీకున జరిగిన రోడ్డు ప్రమాదం కానిస్టేబుల్ హాతీరామ్ మరణించాడు. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి ప్రభుత్వం తరుపున అందజేయాల్సిన బెనిఫిట్ల ను సకాలంలో అందజేసేందుకు తగు చర్య తీసుకోవాల్సిందిగా సీపీ అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సూపరింటెండెంట్ యాకుబ్ బాబా, సహాయకుడు తులసి పాల్గొన్నారు.



# ధాన్యం సేకరణలో ఇబ్బందులు రావొద్దు

అవగాహన కలిగించిన వాళ్ళం అవుతామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ఖరీఫ్ సీజన్ లో ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున కొనుగోలు సెంటర్లను గతంలో కంటే 65 కొనుగోలు కేంద్రాలు ఎక్కువ పెంచడం జరిగిందని, ఇందుకు అనుగుణంగా లారీ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ లకు కూడా ధాన్యం రవాణాకు వాహనాలు పెంచాలని ముందస్తు జాగ్రత్తల నిమిత్తం తగు సూచనలు ఇవ్వడమైనది. సమీక్షలో పాల్గొన్న అధికారులు కొనుగోలు కేంద్రాల కార్యకలాపాలపై వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా అదరపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ గన్ని బ్యాగులు, టార్పాలిన్ ముందస్తు జాగ్రత్తల నిమిత్తం అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులని ఆదేశించారు. మిల్లర్లు 10 శాతం బ్యాంకు గ్యారెంటీ తప్పనిసరి అని మిల్లర్లు వారి మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం బ్యాంకు గ్యారంటీ చెల్లించాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్ సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డిఎంఓ సురేఖను ఆదేశించారు. ట్రాన్స్పోరటేషన్, బర్దాను సమస్య రాకుండా చూడాలని డిఎం ని, మరియు రైస్ మిల్లర్ల ట్యాగింగ్ విషయం లో ఎలాంటి సమస్యలు తేలేత్తకుండా చూడాలని ను ఆదేశించారు. జడ్పీ సీఈవో ఇన్చార్జ్ డిఆర్డిఓ రామిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం పంట అంచనా మేరకు ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున సెంటర్లను పెంచి త్వరగా ధాన్యం సేకరణ చేసేందుకు సెంటర్ నిర్వాహకులకు ట్రైనింగ్ ఇస్తామన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు... సరియైన సమయానికి హార్వెస్ట చేసేలా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోనెలా రవీందర్, కోశాధికారి ఇరుకు కోటేశ్వరరావు, కార్యదర్శి సత్యనారాయణ, తదితర రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

**కాంగ్రెస్ పార్టీ నాయకుడు పవార్ రాజేష్**



**సారంగాపూర్, అక్టోబర్10(జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు పవార్ రాజేష్ మాట్లా డుతూ బీసీల రిజర్వేషన్ విష యంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. బీసీ హక్కుల సాధన కోసం కాంగ్రెస్ ఎప్పటికీ ముందుంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్ష పార్టీ నాయకులపై విమర్శలు చేశారు. బీసీ ముసుగులో ప్రజలను తప్పుదోవ పట్టించాలనే కుట్రతోనే కొన్ని విమర్శలు వస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని స్పష్టంగా పేర్కొన్నారు. రానున్న రోజుల్లో బీసీల సాధికారత కోసం మరింత శ్రద్ధగా ముందడుగు వేస్తామని పవార్ రాజేష్ చెప్పారు.

## జనసురక్ష అవగాహన కార్యక్రమం

**దస్తూరాబాద్, అక్టోబరు 10 (జనంసాక్షి):** మండలంలోని అకోండపేట గ్రామంలో డిస్ట్రిక్ లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో జనసురక్ష సాచురేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ గోపాల్ మాట్లాడుతూ బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. బీమా పథకాలు, సైబర్ మోసాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు బ్యాంకు వారు అందిస్తున్న బీమా పథకం సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యక్తిగత రుణాలు పొంది అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్ఎల్ ప్రశాంత్, గ్రామ పెద్దలు, మహిళలు యువకులు పాల్గొన్నారు.



## కొయ్యూరులో ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ మంజూరు

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు
- మాజీ ఎంపీపీ మాలహాల్ రావు



**మల్హర్, అక్టోబర్ 10(జనంసాక్షి) :** మండలంలోని కొయ్యూరు గ్రామంలో ఎస్ పి ఎం ట్రాన్స్ఫర్మర్ రిపేరు సెంటర్ మంజూరు చేయించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎంపిపి మాలహల్ రావు. వారు మాట్లాడుతూ మండలంలో ట్రాన్స్ఫార్మర్ కాలిన యెడల దూరప్రాంతమైన కాటారం, జంగేడు, రేగొండ, చిట్యాల, వెళ్ళవలసిస్తుందని ఇట్టి విషయం ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగినది. ఇట్టి విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడి మం డలంలోని కొయ్యూరు గ్రామం లో ట్రాన్స్ఫర్మర్ రిపేర్ సెంటర్ మంజూరు చేయించినారు. అట్టి ట్రాన్స్ఫర్మర్ రిపేరు సెంటర్ మంజూరు చేయించినందుకు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఈ మండల లోని రైతులు పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని తెలిపారు.

## బీసీల ఓట్లు అడిగే హక్కు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు లేదు

- బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కల్పించి,స్థానిక సంస్థలకు వెళ్తాం
- మాట తప్పని,మడమ తిప్పని కాంగ్రెస్ పార్టీ
- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, మాజీ ఎంపీపీ నునావత్ రమేష్ నాయక్

**గూడూరు,అక్టోబర్10(జనం సాక్షి):** బిఆర్ఎస్,బీజేపీ పార్టీలు బీసీ ల ఓట్లను అడిగే హక్కు లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి,మాజీ ఎంపీపీ నునావత్ రమేష్ నాయక్ అన్నారు. శుక్రవారం గూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టిఆర్ఎస్, బిజెపి పార్టీలు బీసీలను ఓటు అడిగే హక్కు అధికారం లేదని, బీసీల పట్ల కపట ప్రేమ చూపిస్తు,42శాతం రిజర్వేషన్ అమలు కాకుండా ఈ రెండు పార్టీలు అడ్డుపడుతున్నాయని వారు ధ్వజమెత్తారు. టిఆర్ఎస్, బిజెపి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో తీర్మానానికి మద్దతు పలికారో,గ్రామాల్లో కూడా బీసీల పక్షాన నిలబడి కొట్లాడి బీసీలకు న్యాయం జరిగే విధంగా చూడాలని, వారికి అన్యాయం జరిగే విధంగా చూస్తే మాత్రం, కాంగ్రెస్ పార్టీ పక్షాన ఊరుకునేది లేదని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో రాహుల్ గాంధీ జూడో యాత్రలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే నిబద్దతతో ఎన్ని ఆటంకాలు ఎదురైనా దృఢ సంకల్పంతో తీసుకువచ్చిన జిఓ 9ని సవాల్ చేస్తూ,రెడ్డి జాగృతి బట్టం మాధవరెడ్డి పేరిట దొంగచాటుగా బి ఆర్ ఎస్ పార్టీ హైకోర్ట్ లో పిటిషన్ దాఖాలు చేసి,కుళ్ళు కుతంత్రాలతో రిజర్వేషన్లు బీసీలకు ఇచ్చిన జాగ్రత్త కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని,ఆలా జరిగితే తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీకి పుట్టగతులండవని భావించి హైకోర్టులో స్టే వచ్చేలా అడ్డుకున్నారని వారు అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కంకటి ఉప్పలయ్య,రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి ఎండీ యాకుబ్ పాషా, మాధవపెద్ది అమరేందర్ రెడ్డి,తండా యాకంభ్రం,కోరే కుమారస్వామి,కన్నెబోయిన వెంకన్న, మాజీ సర్పంచ్ లు కట్ల భవాని విష్ణు,ఆవుల అశోక్,ధర్మసోత్ బాలు నాయక్,గోపగాని యాదగిరి గౌడ్,మండల మల్లేష్,మూడు మహేష్,దారవత్ రమేష్, దోమ సతీష్,గొడుగు మహేష్, బానోత్ హరి,తదితరులు పాల్గొన్నారు.

# బంద్ విజయవంతం

**బీసీ రిజర్వేషన్ పై ప్రభుత్వం చొరవ చూపాలి**



**మంగపేట అక్టోబర్ 10 ( జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ విషయంలో హైకోర్టు స్టే విధించడంపై రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన తెలుపుతూ బీసీ నాయకులు మండల కేంద్రంలోని దుకాణాలను బంద్ చేసి నిరసన తెలిపారు. శుక్రవారం రాష్ట్ర బీసీ నాయకుడు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా బంద్ కు పిలుపునివ్వడంతో బీసీ నాయకులు మండల కేంద్రంలోని దుకాణాలను బంద్ చేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు లను అమలు జరిగే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్రంలో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గాదె శ్రీనివాస్ చారి, దంతానపెల్లి నరేందర్, కోడెల నరేష్, కళల రాంబాబు, ఎర్రవుల రమేష్ , అంబెడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు గుగ్గిళ్ళ సురేష్ పాల్గొన్నారు.

## మానసిక రోగులను గౌరవించాలి

**వైద్యాధికారి డా. జగదీష్**




**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 10(జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మహబూబాబాద్ వారు నిర్వహించిన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మానసిక రోగులు, వారి ఆరోగ్యం గురించి వైద్యాధికారి డా. జగదీష్ మాట్లాడుతూ మానసిక రోగులను గౌరవించాలని, ప్రతి వ్యక్తి మానసిక ఆరోగ్యానికి గౌరవం ఇవ్వాలని, మానసిక సమస్యలు ఉన్నవారిని సమాజం తిరస్కరించకుండా, వారిని అంగీకరించి, వారి భావాలను అర్థం చేసుకొని వారికి సరైన సపోర్టును ఇవ్వాలన్నారు. అవసరమైన సంరక్షణ అందించాలని, మానసిక ఆరోగ్యాన్ని శారీరక ఆరోగ్యంతో సమానంగా చూడాలని వారు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు మత్తు పదార్థాలకు బానిసలైన మానసిక రోగుల గురించి, తదనంతర పరిణామాలు వాటి నుండి విముక్తి పొందే విధానం మొదలైన వాటి గురించి వివరించే షార్ట్ ఫిలిం ప్రదర్శించారు.

## సహృదయ వృద్ధాశ్రమంలో అన్నదానం



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 10 (జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని రంగసాయిపేట దివ్య చికెన్ సెంటర్ యజమాని కోన్ రెడ్డి నవీన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం నవీన్ రెడ్డి దంపతులు హనుమకొండలోని సహృదయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ వృద్ధుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరుపు కోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో కరుణాకర్, నిరంజన్ రెడ్డి,కర్ణాకర్, రాంబాబు ,రాజేష్, పరమేశ్వర్ , కన్నయ్య పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తులు ప్రారంభం

**భూపాలపల్లి, అక్టోబర్ 10 (జనం సాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం ఈ నెల 13 రానున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కోసం పోటీపడదలచిన ఆశావాహులు తమ దరఖాస్తులను భూపాలపల్లిలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో శనివారం నుండి సమర్పించాలి, దరఖాస్తుల స్వీకరణ సమయంలో తానే జిల్లా కార్యాలయంలో అందుబాటులో ఉంటానని అయిత ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా అధ్యక్ష పదవికి ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు తమ దరఖాస్తులను వ్యక్తిగతంగా సమర్పించగలరని ఆయన సూచించారు.

## ట్రాక్టర్ యజమానులు సరైన పత్రాలు కలిగి ఉండాలి : ఎస్ఐ

**టేకుమట్ల అక్టోబర్ 10 (జనంసాక్షి) :** టేకుమట్ల మండలంలోని ఇసుక రవాణా చేయు ట్రాక్టర్ యజమానులకు తెలియజేయునది ఏమనగా ప్రతి ట్రాక్టర్ ఇసుక లోడుకు వచ్చినప్పుడు తెలుపు రంగులోనే ఒరిజినల్ కూపన్ నీలిరంగులోని డూప్లికేట్ కూపన్ విధిగా తీసుక వచ్చి, లోడు చేసుకున్నానంతరం లోడు ధ్రువీకరించు అధికారి సంతకాన్ని కచ్చితంగా చేయించుకొని వెళ్లాలి. మార్గమధ్యమంలో ఆకస్మిక తనిఖీ చేయు సందర్భంలో ఒరిజినల్ పేపర్ పై లోడు ధృవీకరించు అధికారి సంతకం లేని ఎడల ట్రాక్టర్ను సీజ్ చేయబడుతుందని ఎస్ఐ సుధాకర్ తెలిపారు. ప్రతి ఒక్కరు విధిగా ప్రతి ట్రాక్టర్ లోడును ధృవీకరించు అధికారి సంతకాన్ని చేయించుకున్నాకే ఇసుక లోడింగ్ పాయింట్ నుండి బయలుదేరాల్సిందిగా సూచనలు చేశారు.